
తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, ఫిబ్రవరి 19, 2026 | సంపుటి-2 సంచిక-61 పేజీలు-09
The Largest Readers Local Digital Daily

## రోడ్డు ప్రమాదంలో వ్యాపారి వనపర్తి రోహిత్ దుర్మరణం

- అయన మెదక్ గడ్డపై మెరిసిన మణిదీపం
- వ్యాపార రంగంలో వెలగని సిరి రూపం
- 'వివి సిల్క్స్' సాక్షిగా అల్లుకున్న అనురాగం.
- రోహిత్ అన్న మరణం.. తీరని విషాద యోగం
- రోహిత్ కుటింబికులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యేలు మైనం పల్లి హన్మంతరావ్, పద్మా దేవేందర్ రెడ్డి
- మెదక్ వ్యాపారుల తీవ్ర సంతాపం

4






# పాదాభివందనం నయా ట్రెండ్!

### ఓట్ల కోసం కాళ్ళు మొక్కే సంస్కృతికి తెరదీసిన నాయకులు

- పలు వార్డుల్లో గెలుపోటములపై చూపిన ప్రభావం...
- పని చేసే వారికి కాకుండా, కాళ్ళు మొక్కే వారికి ఓట్లు...
- కాళ్లు పట్టుకుంటే ఓట్లేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు
- రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో బయటపడ్డ సిత్రాలు

3

ఎన్నికలు వచ్చాయంటే కొన్ని వర్గాల వారికి పండగే... ఎందుకంటే ఎన్నికలు అయ్యేలోపు వివిధ పార్టీల అభ్యర్థులు ఓటర్లకు రాచ మర్యాదలు చేస్తుంటారు.. ఆ రాచ మర్యాదలో ఎలాంటి తేడా వచ్చినా.. పోటీలో నిలబడే అభ్యర్థులకు కష్టకాలమే.... అయితే సాధారణంగా ఎన్నికలంటే అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికల చుట్టూ తిరగాలి. కానీ రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. ఇక్కడ చర్చంతా రామాయంపేట పట్టణ డెవలప్మెంట్, డ్రైనేజీలు, రోడ్ల గురించి కాకుండా.. అభ్యర్థుల 'పాద నమస్కారాల' చుట్టూ తిరిగింది. ఓట్ల కోసం కాళ్ళు మొక్కే నయా ట్రెండ్ ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.

(డి.జి.శ్రీనివాసశర్మ )
(రామాయంపేట-సిరిన్యూస్)

### ఏడుపాయల జాతర ఆదాయం రూ.87.56 లక్షలు

గతేడాదితో పోలిస్తే పెరిగిన ఆదాయం రూ.26.06 లక్షలు

5





5

### స్పెషల్ క్లాసులు ఉత్తమ ఫలితాలకు దోహదపడుతాయి


మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

### మాజీ మంత్రి హరీష్ రావు

గుమ్మడిదల, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్ ) గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే ఆదర్శ వంతంగా తీర్చిదిద్దామని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో బాధ్యతలు చేపట్టిన చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని పాలకవర్గం మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, నియోజకవర్గ పార్టీ కోఆర్డి నేటర్ ఆదర్శ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

2







# అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

## మాజీ మంత్రి హరీష్ రావు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్ )**

గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో బాధ్యతలు చేపట్టిన చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్దన్ రెడ్డి ఆధ్వర్యంలోని పాలకవర్గం మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసిన ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ప్రజల కష్టసుఖాల్లో ప్రతి ప్రజా ప్రతినిధి అండగా నిలవాలని స్పష్టం చేశారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదర్శవంతమైన పాలన అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్దన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, కౌన్సిలర్లు పద్మ వెంకట రామ్రెడ్డి, రాజశేఖర్, సోనీ శేఖర్ రెడ్డి, తుపాకుల రాధిక రాజు, గౌసియా హుస్సేన్, మురళి, సంజీవరెడ్డి, కిషన్, మాధవి సత్యనారాయణ, ప్రమీల సంజీవరెడ్డి, కుమార్ గౌడ్, చక్రపాణి, పద్మ కుమార్, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్షంలో ఉన్న పార్టీపై చూపిన నమ్మకాన్ని గౌరవించాలి

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**గుమ్మడిదల,ఫిబ్రవరి 18 (సిరి న్యూస్ ):** ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీపై చూపిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గుమ్మడిదల మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవాలని పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నూతనంగా ఎంపికైన కౌన్సిలర్లకు సూచించారు. బుధవారం, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలు కప్పి అభినందించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలు మంచి నిర్ణయానికి తీసుకొని గెలిపించినందున వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరు గుమ్మడిదల మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోయే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమైనది. అందుకే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్న బాధ్యత మీపై ఉంది. అతి త్వరలోనే గుమ్మడిదలలో పర్యటిస్తానని హామీ ఇస్తు న్నాను. ఈ కార్యక్రమంలో పార్టీ సీని యర్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షు లు ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, గూ డెం మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు పద్మా వెంకట్రాంరెడ్డి, మాధవి సత్యనారాయణ, ప్రమీల సంజీవరెడ్డి, గౌసియా హుస్సేన్, తుపాకుల రాధిక రాజు, సోనీ శేఖర్ రెడ్డి, స్వప్న కుమా ర్ యాదవ్, అభి శెట్టి రాజశేఖర్,చక్రపాణి, మురళి, కిషన్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.











# పాదాభివందనం నయా ట్రెండ్!

## ఓట్ల కోసం కాళ్ళు మొక్కే సంస్కృతికి తెరదీసిన నాయకులు

- పలు వార్డుల్లో గెలుపోటములపై చూపిన ప్రభావం...
- పని చేసే వారికి కాకుండా, కాళ్ళు మొక్కే వారికి ఓట్లు...
- కాళ్లు పట్టుకుంటే ఓట్లేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు
- రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో బయటపడ్డ సిత్రాలు

**ఎన్నికలు వచ్చాయంటే కొన్ని వర్గాల వారికి పండగే... ఎందుకంటే ఎన్నికలు అయ్యేలోపు వివిధ పార్టీల అభ్యర్థులు ఓటర్లకు రాచ మర్యాదలు చేస్తుంటారు.. ఆ రాచ మర్యాదలో ఎలాంటి తేడా వచ్చినా.. పోటీలో నిలబడే అభ్యర్థులకు కష్టకాలమే.... అయితే సాధారణంగా ఎన్నికలంటే అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికల చుట్టూ తిరగాలి. కానీ రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. ఇక్కడ చర్చంతా రామాయంపేట పట్టణ డెవలప్మెంట్, డ్రైనేజీలు, రోడ్ల గురించి కాకుండా.. అభ్యర్థుల 'పాద నమస్కారాల' చుట్టూ తిరిగింది. ఓట్ల కోసం కాళ్ళు మొక్కే నయా ట్రెండ్ ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.**

(డి.జి.శ్రీనివాసశర్మ )
(రామాయంపేట-సిరిన్యూస్)



### పని చేసేవానికన్నా.. కాళ్ళు మొక్కే వాడే మిన్న?

రామాయంపేట పట్టణంలోని 12 వార్డుల్లో అధికంగా గెలిచి, మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని ప్రధాన పార్టీలు భారీ వ్యూహాలే రచించాయి. అయితే క్షేత్రస్థాయిలోని పరిస్థితి మాత్రం ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న నాయకుల ఆశలపై, అభ్యర్థుల వింత పోకడలు నీళ్లు చల్లాయి. గత కొన్నేళ్లుగా వార్డు అభివృద్ధి కోసం కష్టపడిన అభ్యర్థుల కంటే, ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి కాళ్లు మొక్కే వారికే ఓటర్లు పట్టం కట్టారనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతుంది.

### అభివృద్ధి చేయలేక.. చెప్పుకోలేక..

ఇంతకాలం వార్డు కోసం ఏం చేశాం? గెలిపిస్తే ఏం చేస్తాం? అని వివరించాల్సిన అభ్యర్థులు.. ఆ విషయంలో వెనకబడ్డారు. చెప్పుకోవడానికి చేసిన పనులేమీ లేకపోవడంతో, భావోద్వేగాలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు 'పాద నమస్కారాన్ని' ప్రధాన ఆయుధంగా మార్చుకున్నారు. గెలుపు గుర్రాలుగా భావించిన, సేవ చేసే నాయకులకు ఇది పెద్ద షాక్ ఇచ్చింది. ఇంతకాలం ప్రజాసేవ చేసిన వారిని పక్కకు పెట్టి ఇంటింటికి తిరిగి కాళ్లు మొక్కిన పలువురిని రామాయంపేట పట్టణ ప్రజలు గెలిపించారు.

### కాళ్ళు మొక్కడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు

రామాయంపేట పట్టణంలో 12 వార్డులు ఉండగా, అందులో కొన్ని వార్డుల్లో ఈ 'కాళ్లు మొక్కే' సంస్కృతి ఫలితాలను తలకిందులు చేసినట్లు తెలుస్తోంది. నిజాయితీగా పని చేసే అభ్యర్థులు సైతం ఈ నయా ట్రెండ్ తో కంగుతిన్నారు. ఇంతకాలం వార్డు అభివృద్ధి కోసం శ్రమించిన వారు, కాళ్ళు మొక్కే సంస్కృతి తో తీవ్రంగా నష్టపోయారని, సెంటిమెంట్ పండించి కాళ్లు మొక్కిన వారు లాభపడ్డారని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. వార్డుల అభివృద్ధి పక్కకు పోయి, కేవలం పాద నమస్కారాలతో ఓట్లు దండుకోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెతుతున్నాయి. "ఓటు వేయమని అడగాలి కానీ, ఇలా కాళ్లు పట్టుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు" అని పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఏదిఏమైనా రామాయంపేట మున్సిపల్ ఎన్నికల చరిత్రలో ఈ 'పాద నమస్కారాల పర్వం' ఒక వింత అధ్యాయంగా మిగిలిపోనుంది.

# రోడ్డు ప్రమాదంలో వ్యాపారి వనపర్తి రోహిత్ దుర్మరణం

- అయన మెదక్ గడ్డపై మెరిసిన మణిదీపం
- వ్యాపార రంగంలో వెలగని సిరి రూపం
- 'వివి సిల్క్స్' సాక్షిగా అల్లుకున్న అనురాగం.
- రోహిత్ అన్న మరణం.. తీరని విషాద యోగం
- రోహిత్ కుటింబికులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యేలు మైనం పల్లి హన్మంతరావ్, పద్మా దేవేందర్ రెడ్డి
- మెదక్ వ్యాపారుల తీవ్ర సంతాపం





**మెదక్ ప్రతినిధి, /కొల్చారం పిబ్రవరి18(సిరి న్యూస్)** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యాపారి దుర్మరణం చెందిన సంఘటన కొల్చారం శివారులోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగింది.పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం మెదక్ పట్టణానికి చెందిన బట్టాల వ్యాపారి బీసీవై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా(48) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి కి చెందిన విజయ్ తో కలిసి విజయవాడలో జరిగిన బిసివై పార్టీ బీసీ సింహ గర్జన కార్యక్రమానికి హాజరై తిరిగి మెదక్ కు వస్తున్న క్రమంలో రోహిత్ నడుపుతున్న కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ఘటనలో రోహిత్ గుప్త అక్కడికక్కడే మృతి చెందగా విజయ్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుని 108 సహాయంతో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.రోహిత్ కు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మెదక్ గడ్డపై మెరిసిన మణిదీపం రోహిత్ గుప్తా

మెదక్ గడ్డపై మెరిసిన మణిధిపం వనపర్తి రోహిత్ గుప్తా అని మెదక్ పట్టణ ప్రముఖులు, వ్యాపారాలు, స్నేహితులు కన్నీరు మున్నిరయ్యారు.వ్యాపార రంగంలో వెలిగని సిరి రూపమన్నారు.ఎన్నికల్లో పోటీచేయడం అందులో ఓటమిలోనైనా చెదరని చిరునవ్వు తో ముందుకు సాగేవాడని గుర్తుచేసుకున్నారు.ఇలాంటి లీడర్ రాజకీయాల్లో అరుదైన గా ఉంటారని 'ఏం ఎమ్మెల్యే' అని ఆత్మీయంగా పిలిచే నీ గంభీర స్వరం నేడు తిరిగిరాని లోకానికి వెళ్లడం పట్ల మెదక్ వాసులంతా కంటతడి పెట్టారు.

పట్టు వస్త్రాల సాక్షిగా పదిమందిని ప్రేమించిన గుణమున్న రోహిత్ కస్టమర్లను చూస్తే కురిపించేవు కరుణ,కలిమి ఉన్నా లేకున్నా ఏనాడూ గర్వం చూప లేదన్నారు. ధనిక కుటుంబంలో పుట్టినా పేద మధ్య తరగతి మనుషుల మదిలోన నిలిచేవాడని,హైందవ ధర్మ రక్షణలో అగ్రగామిగా ఉండేవారన్నారు భక్తి మార్గంలో నడిచిన పరమ శివగామివి రోహిత్ అని అధికార పక్షాన్ని ఎదిరించే ఆ ధైర్యమున్న నాయకుడన్నారు

## మాజీ ఎమ్మెల్యేల సంతాపం

మెదక్ పట్టణ ప్రముఖ వ్యాపారి రోహిత్ గుప్తా మృతి పట్ల మెదక్ మాజీ ఎమ్మెల్యే లు మైనం పల్లి హన్మంతరావు పద్మా దేవేందర్ రెడ్డి లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మెదక్ లోని రోహిత్ ఇంటికి వెళ్లి కుటింబికులను ఓదార్చారు.మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాజీ చైర్మన్ లు బట్టి జగపతి, తోడుపునూరి చంద్రపాల్ గుప్తా,మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ గుప్తా జర్నలిస్ట్ సంఘాల నేతలు సురేందర్ రెడ్డి, శంకర్ దయాల్ చారితో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ శ్రేణులు, వ్యాపారాలు,జర్నలిస్టులు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు, వైశ్య సంఘం నేతలు, పట్టణ ప్రజలు రోహిత్ గుప్తా అంత్యక్రియల్లో పాల్గొని నివాళ్లు అర్పించారు.

# ఎస్ఐఆర్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి

- ★ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి, ఫిబ్రవరి 18(సిరిన్యూస్):**ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసి, స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో ప్రి-ఎస్.ఐ.ఆర్ పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వారీగా పురోగతిని పరిశీలించిన కలెక్టర్, పనితీరులో వెనుకబడి ఉన్న ఆయా ఏఈఆర్ఓ లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 51.96 శాతం మాత్రమే ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని, ప్రత్యేకంగా అర్బన్ సెగ్మెంట్ లో పురోగతి తక్కువగా ఉన్నందున డోర్ టు డోర్ సందర్శనల ద్వారా ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేసి, పది రోజుల్లో కనీసం 85 శాతం పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ పురోగతి ఉన్న బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఏఈఆర్ఓలు వారం రోజుల పాటు ప్రతిరోజూ మూడు ప్రాంతాల్లో ఆకస్మిక క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, రోజువారీ సమీక్ష చేయాలని స్పష్టం చేశారు. పనితీరు సంతృప్తికరంగా లేని బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్తగా విలీనం అయిన ప్రాంతాలు, కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.







# ఏడుపాయల జాతర ఆదాయం రూ.87.56 లక్షలు

- గతేడాదితో పోలిస్తే పెరిగిన ఆదాయం రూ. 26.06 లక్షలు

**పాపన్నపేట ఫిబ్రవరి 18 (సిరి న్యూస్):** ఏడుపాయల వనదుర్గాభవానీ మాత జాతర ఆదాయం రూ.87 లక్షల56 వేల268 వచ్చినట్లు ఏడుపాయల దేవస్థానం ఈఓ వీరేశం వెల్లడించారు. బుధవారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు జరిగింది. 29 రోజుల హుండీ ఆదాయం రూ. 39 లక్షల 87 వేల178, ఒడిబియ్యం ద్వారా రూ.69200, కేశఖండనం ద్వారా రూ.56 వేల 600, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.13లక్షల 69 వేల 29, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 22లక్షల 48 వేల 640, పులిహోర ప్రసాదం ద్వారా రూ.10 లక్షల 25 వేల 630, మొత్తం కలిపి రూ.87 లక్షల 56 వేల 268 రూపాయలు వచ్చిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి అదనంగా ఆదాయం రూ.26 లక్షల 6 వేల 31 రూపాయలు వచ్చిందని ఈఓ వీరేశం తెలిపారు. ఏడుపాయల జాతర ప్రత్యేక అధికారి, సహాయ కమీషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరిగిన ఈ హుండీ లెక్కింపులో ఈఓ వీరేశం తోపాటు దేవస్థానం సిబ్బంది, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి బృందం తదితర భక్తులు పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.







## స్పెషల్ క్లాసులు ఉత్తమ ఫలితాలకు దోహదపడుతాయి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి, పీబ్రవరి18(సిరి న్యూస్)** ప్రత్యేక తరగతుల ద్వారా ఉత్తమ విద్యా ప్రమాణాలు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలకు దోహదపడతాయని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కౌడిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ఆహార పదార్థాలను పరిశీలించారు తరగతీ గదులలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిబంధనలు పాటించాలని రుచి సూచితో కూడిన ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి జిల్లాలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెంపొందించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లక్ష్యంగా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో మహిళను దూషించిన ఘటనలో నిందితుల రిమాండ్

- మెదక్ డిఏస్పి ప్రసన్నకుమార్

**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి 18(సిరి న్యూస్)**మెదక్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాజకీయ మద్దతు విషయంలో ఏర్పడిన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కులం పేరుతో మహిళను దూషించడమే కాకుండా, ఎమ్మెల్యే వాహనంపై రాళ్లతో దాడి చేసి చంపాలనే ప్రయత్నం చెసిన ఘటనకు సంబంధించి నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు మెదక్ డియస్పి డి. ప్రసన్నకుమార్ తెలిపారు.బుధవారం మెదక్ డియస్పి వెల్లడించిన వివరాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్త మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో 15వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి భర్త మల్లికార్జున్ గౌడ్ మరియు అతని అనుచరులు ఆమెను బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అయితే ఆమె ఇందుకు నిరాకరించడంతో పీబ్రవరి 9వ తేదీన రాత్రి సుమారు 10 గంటల సమయంలో మల్లిఖర్జున్ గౌడ్ ఆమెను కులం పేరుతో దూషిస్తూ బూతు మాటలు మాట్లాడినట్లు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఈ ఘటన విషయమై బాధితురాలు స్థానిక ఎమ్మెల్యే కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గారు ఆమెను పరామర్శించేందుకు బయలుదేరిన సమయంలో, పిట్లం బేస్ చెరువు కట్ట వద్ద బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు మల్లిఖర్జున్ గౌడ్, జీవన్ రావు, వేణు, హబీబ్, మల్లేష్ తదితరులు కలిపి మొత్తం 23 మంది కలిసి ఎమ్మెల్యే వాహనంపై రాళ్లతో దాడి చేసి చంపాలనే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో వాహనానికి నష్టం వాటిల్లడంతో పాటు ఎమ్మెల్యే, ఆయన అనుచరులకు గాయాలు అయినట్లు పేర్కొన్నారు. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ మహిళపై మల్లికార్జున్ గౌడ్ ఛాతిపై చేయి వేసి తోసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గోదాల అఖిలను కులం పేరుతో దూషించిన ఘటనపై సంబంధిత సెక్షన్లతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు డియస్పి తెలిపారు. ఈ కేసులో కొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.



# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత




- **జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్**

**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి 18(సిరి న్యూస్)** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళాశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో 'బాల్య వివాహము భారత్ 1-100 రోజుల ప్రత్యేక కార్యక్రమం'లో భాగంగా బుధవారం జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి ప్రత్యేక ప్రచార వాహనాన్ని జెండా ఊపి అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనంలోని మైక్ సదుపాయంతో గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాల్యం ఎంతో విలువైన దశ అని, బాలబాలికలకు విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు కల్పించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాల వివరాలు తెలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా చేయడంలో అందరూ బాధ్యత వహించాలని చెప్పారు.జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామసభలు, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శాఖ అధికారిని హేమ భార్గవి, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు,జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, మహిళా శక్తి కేంద్ర కోఆర్డినేటర్ సంతోషి, విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు రాజు, శరత్ మరియు సిబ్బంది సంజీవ్, నవనీత పాల్గొన్నారు అదేవిధంగా జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు

# పీఆర్సీ పై సిఎం తక్షణమే ప్రకటన చేయాలి




**మెదక్ ప్రతినిధి,పిబ్రవరి18( సిరి న్యూస్ )**ఉద్యోగులకు ఇచ్చే పీఆర్సీ పై తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే ప్రకటన చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ డిమాండ్ చేశారు.బుధవారం ఎస్టియు భవన్ లో జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పీఆర్సీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. నూతన ఈహెచ్ఎస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి, రెగ్యులర్ ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులివ్వాలని డిమాండ్ చేశారు. జీవో 190 ప్రకారం ఇంటర్ లోకల్ డిప్యూటేషన్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. పాఠశాల విద్యాశాఖ హేతుబద్ధీకరణ పేరుతో ఖాళీ పోస్టులను రద్దు చేసే ఆలోచన మానుకోవాలని అన్నారు. పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ లో ప్రభుత్వం కేటాయింపులు పెంచాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, దానికి అవసరమైన విద్యా హక్కు చట్టం సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, రాష్ట్ర బాధ్యులు నర్సిములు, రాజు, జిల్లా ఆర్థిక కార్యదర్శి కిష్టయ్య, భూపతిగౌడ్, అశోక్, నాగరాజు,శ్రీనివాస్,బాలకృష్ణ వేణు గోపాల్, శివప్రసాద్, ఎల్లం, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బైక్ ఢీకొన్న దుర్ఘటనలో మహిళ మృతి

**కొల్చారం ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)**కొల్చారం మండలం రంగంపేట శివారులో రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని రంగంపేట వద్ద జరిగింది. ఏఎస్ఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి మండలం ఎర్రమట్టి తండాకు చెందిన నునావత్ దీప్లా నునావత్ శాంతి( 50) భార్యాభర్తలు వ్యవసాయ పనుల నిమిత్తం కొల్చారం మండలం రంగంపేటకు వస్తున్నారు. ఈ క్రమంలో సంగారెడ్డి మెదక్ ప్రధాన రహదారిపై చిట్కుల నుంచి రంగంపేటకు సిమెంట్ కడీల లోడుతో వస్తున్న ట్రాక్టర్ దీప్లా శాంతి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి టీ కొట్టింది. శాంతి రోడ్డుపై పడిపోగా ఆమెపై నుంచి ట్రాక్టర్ వెళ్లడంతో అక్కడికక్కడ మృతి చెందింది. మృతురాలి భర్త దీప్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# శివాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**జిన్నారం పిబ్రవరి 18( సిరి న్యూస్)** జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగ ఆలయ నిర్మాణం కోసం 50016/రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందించిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు బోజిరెడ్డి నరసింహారెడ్డి మోహన్ శ్రీనివాస్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ శ్రీధర్ గౌడ్ తోట నర్సింగ్ రావు బ్రహ్మేందర్ గౌడ్ నవీన్ రెడ్డి రాజ్ కుమార్ రాము నరసింహ మల్లేష్ కంది నర్సింగరావు ప్రవీణ్ నాని ప్రసాద్ అనంతగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.



# టాలెంట్ విద్యార్థులకు బహుమతులు




**మనోహరాబాద్, ఫిబ్రవరి 18. సిరి న్యూస్.** టాలెంట్ పరీక్షలలో ప్రతిభను చాటిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులను అందజేసి అభినందించారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని పలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మనోహరాబాద్ పాఠశాల చెందిన మనీషా ప్రథమ, వైష్ణవి ద్వితీయ, కాలకల్ పాఠశాల చెందిన తరుణ్ తృతీయ బహుమతులను గెలుచుకున్నారని ఉపాధ్యాయుడు బ్రహ్మాచారి తెలిపారు. ఈ విద్యార్థులకు ఎంఈఓ వెంకటస్వామి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొని బహుమతులు అందజేసి అభినందించారన్నారు.

# నూతన చైర్మన్ కు ఘన సన్మానం



**తూప్రాన్ ఫిబ్రవరి 18 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినా బొంది రజిని రాఘవేందర్ గౌడ్ మొదటిసారిగా 1వ వార్డులో బుధవారం ఆమె పర్యటించారు ఆమె మాట్లాడుతూ 1వ వార్డు ప్రజలతో విడదీయరాని అనుబంధం మా కుటుంబానికి ఏర్పడిందని తూప్రాన్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన క్రమంలో 1వ వార్డుగా ఏర్పడ్డ తర్వాత నా భర్త బొంది రాఘవేందర్ గౌడ్ ఇక్కడి నుండే పోటీ చేసి కౌన్సిలర్ గా గెలిచి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయి ఎంతో అభివృద్ధి చేశాడు ఇప్పుడు జరిగిన ఈ ఎలక్షన్లలో మహిళా రిజర్వేషన్ రావడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి నేను బొంది రజిని రాఘవేందర్ గౌడ్ మళ్లీ పోటీ చేసి విజయం సాధించడం జరిగిందని మీరు చూపినా ప్రేమ ఆధార అభిమానాలను మర్చిపోమని మీ పట్ల అన్ని సమయాలలో అందుబాటులో ఉండి కుటుంబ సభ్యులుగా కలిసి కష్ట సుఖాలలో తోడుగా ఉంటామని హామీ ఇస్తున్ననని నూతన మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రాఘవేందర్ గౌడ్ తెలిపారు

# నూతన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ లకు సన్మానం



**మెదక్ ప్రతినిధి, పీబ్రవరి18(సిరి న్యూస్)** మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్స్ దీపక్, హరిత లను బుధవారం ఎస్టియు భవన్ లో ఎస్టియు నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ లు మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధి కి కృషిచేయాలని వారు ఆకాంక్షించారు. ఎస్టియు రాష్ట్ర బాధ్యులు నర్సిములు, రాజు, జిల్లా ఆర్థిక కార్యదర్శి కిష్టయ్య, భూపతిగౌడ్, అశోక్, నాగరాజు,శ్రీనివాస్,బాలకృష్ణ వేణు గోపాల్, శివప్రసాద్,ఎల్లం,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పటాన్ చెరు, పిబ్రవరి 18, (సిరి న్యూస్):** మండల పరిధి లోని చిట్కుల్ వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాల లో బుధవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ గా నిత్య శివాని, డీ ఈ ఓ గా రాజ్ కుమార్, ఇతర ఉపాధ్యాయులు గా రత్నా బాయి, హారిక, మాసం రాజ, ప్రియ, ఓంకార్ సింగ్, సుదర్శన్, డాక్టర్లు గా ప్రశాంత్, రోహిత్, మోహన్, సాల్మన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ సైదమ్మ, ఉపాధ్యాయులు వేణు, తదితరులు పర్యవేక్షణ చేశారు.

# కష్టపడి చదివితే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు





- రామాయంపేట ఎస్సై బాలరాజు



**రామాయంపేట, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)** విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని రామాయంపేట ఎస్సై బాలరాజు చెప్పారు. బుధవారం రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. చెడు అలవాట్లకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మంచి విద్యార్థులతో స్నేహం పెంచుకోవాలని ఆయన తెలిపారు. నేటి సమాజంలో ఎంతో మంది విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు ఎంతో కీలకమన్నారు. ప్రతి సబ్జెక్టు పై పూర్తి అవగాహన కల్పించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు పోతే ఏదైనా సాధించవచ్చని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రథమ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, హిమజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకుడు, అక్కన్నపేట మాజీ ఎంపీటీసీ జాలిగామ రఘుపతి గౌడ్ మృతి



**రామాయంపేట, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, ఝాన్సీ లింగాపూర్ మాజీ సర్పంచ్ సుగుణ భర్త, మాజీ ఎంపీటీసీ, మాజీ పార్టీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు జాలిగామ రఘుపతి గౌడ్ మరణించడం పార్టీకి తీరని లోటు, ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు తెలిపారు.. బుధవారం నాడు రఘుపతి గౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన రామాయంపేటకు వచ్చి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. జాలిగామ రఘుపతి గౌడ్ పార్టీకి విశిష్ట సేవలు అందించి పార్టీని ముందుకు నడిపించడంలో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి అని తెలిపారు. ఆయన ఆత్మ శాంతించాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ప్రకటిస్తున్నాం... అన్నారు. కార్యక్రమంలో అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, దంతేపల్లి సర్పంచ్ బాలరాజు. నందిగామ సర్పంచ్ రమేష్, అక్కన్నపేట మాజీ సర్పంచ్ వెలుముల సిద్ధరాములు ,మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ ,పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకుడు రాజేంద్రప్రసాద్ ,ఓబీసీ నాయకుడు చింతల శేఖర్, ఝాన్సీ లింగాపూర్ పట్టణ అధ్యక్షుడు మంగల్ ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు మనగల వెంకటి పాల్గొన్నారు..

# గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**టేక్మాల్ ఫిబ్రవరి 18:సిరి న్యూస్:** టేక్మాల్ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ముత్యాల పోచమ్మ మత్తడి పోచమ్మ ఆలయ 4వ వార్షికోత్సవం వేడుకలను గ్రామ పెద్దలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తడి పోచమ్మ గ్రామ దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బోనాల పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోతు రాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజలు గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలు పిల్ల పాపలు చల్లగా ఉండేలా దీవించమ్మా అంటూ వేడుకున్నారు. వార్షికోత్సవ మహోత్సవానికి హాజరైన ప్రజానీకానికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్, ఉప సర్పంచ్ శంకరయ్య, గొల్లగూడెం వార్డు మెంబర్లు సాధు లింగం, కుర్మ మానెమ్మ, మెరుగు బాలకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా యువత కార్యదర్శి నాయకోటి భాస్కర్, నాయకులు కమ్మరి సిద్ధయ్య, చింతా రవి, మతిన్, పట్నం రాములు, సాధు కిషన్, గొల్ల, కిష్టయ్య, పట్నం శివయ్య, కుర్మ బీరప్ప, పట్నం సత్యం, సొంగ సాయిలు, కుర్మ నవీన్ కుమార్, కోటమోల్లా మల్లేశం, గొల్ల ఎల్లయ్య, సోంగ అంజయ్య, గొల్ల పాపయ్య, కుర్మ బేతయ్య, ఆకులపల్లి పాపయ్య, ఎల్లంపల్లి నగేష్, ఆంజనేయులు, రాజు, కిషోర్, సాగర్ గిరి, విట్టల్ నాగరాజు గ్రామ పెద్దలు ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# కందిపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



**పాపన్నపేట, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్):** మండల పరిధిలోని కందిపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఇందులో భాగంగా ప్రధానోపాధ్యా యులుగా చంద్రశేఖర్, యంఈఓ గా శివకృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా సంజయ్, ఉపాధ్యాయులుగా ధనుష్, వివేక్, నిహారిక, శ్రీజ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాగ్య-ఎల్లయ్య, ఉపసర్పంచ్ అనిత పాల్గొన్నారు, విద్యార్థుల పనితీరును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని ఉపాధ్యాయురాలు శృతి పరిశీలించారు. పాఠశాల విద్యార్థులకు సొంత డబ్బులతో యూనిఫార్మ్స్ అందించిన సర్పంచ్ ఉప సర్పంచ్లను హెచ్ఎం అశ్విని సన్మానించారు.

# పాపన్నపేట పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్




**పాపన్నపేట, ఫిబ్రవరి18, (సిరి న్యూస్):** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో బుధవారం ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్టునిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానం కొడుపాక కు చెందిన అశృత్, ద్వితీయ స్థానం నాగాసన్ పల్లి కి చెందిన ఏలేందర్, దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎమ్ అంజా గౌడ్ తో పాటు,వివిధ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నర్సింలు, అశోక్ కుమార్, నాగేశ్వరరావు, శివ శంకర్,ప్రవీణ్ కుమార్ యాదయ్య,,వేణు గోపాల్ రెడ్డి,నవీన్,శ్రీనివాస్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా



**కుల్చారం ఫిబ్రవరి 18( సిరి న్యూస్ )** పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తమ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ సంగమేశ్వర్ తెలిపారు బుధవారం కౌల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో దోమల నివారణ కోసం నూతనంగా స్ప్రే పంపు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం దోమల నివారణ లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రత్యేక శ్రద్ద తీసుకుంటానని తెలిపారు అన్ని వార్డులో దోమల రాకుండా స్ప్రే చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే తాగునీరు పారిశుధ్యం తో పాటు వీధి దీపాలు గ్రామంలో సమస్య లేకుండా చేశానని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తుల జంగిడి పోచయ్య మోహన్ రవి ముదిరాజ్ నెల్లి నరసింహులు ఏసు మధు రామ్ దాస్ పలువురు పాల్గొన్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.




### ఘనంగా బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి

# శివరాత్రి మహోత్సవాలు ముగింపు

**అమీన్ పూర్, ఫిబ్రవరి 18, సిరిన్యూస్** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు ఘనంగా సాగిన ఉత్సవాల చివరి రోజున స్వామివారికి పంచామృతాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, బలిహరణ, ధ్వజారోహణ, మహానివేదన, స్వామి వారికి మహా హారతి, నిర్వహించి అనంతరం పూర్ణాహుతి హోమంతో ఉత్సవాలకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగ నిర్వహించామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు విశేష సహకారం అందించిన సైబరాబాద్ పోలీసు సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మధ్య మధ్యలో ఎదురైన చిన్నపాటి ఇబ్బందులను అధిగమించడంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.వచ్చే ఏడాది దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగ, బ్రహ్మాండంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శశిధర్ గుప్త తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ధర్మకర్తల మండలి సభ్యులు, ఎండోమెంట్ అధికారులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కంచాలను పంపిణీ







**అమీన్పూర్తి, పిబ్రవరి 18, (సిరి న్యూస్)** : అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి లోని నర్రేగూడా ప్రాథమిక పాఠశాలలో తన భర్త దివంగత రవి బాబు జయంతి సందర్భంగ అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలుగ విధులు నిర్వహిస్తున్న ఎన్ జానకీ తన భర్త జ్ఞాపకార్థం పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కొరకు స్టీల్ కంచాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల మిఠాయిలను తానే స్వయంగ తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త జ్ఞాపకార్థం, తనకు తోచినంతలో విద్యార్థుల అవసర నిమిత్తం ఈ కంచాలను వారికి అందించి వారి కళ్ళలో ఆనందం చూస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణంరాజు, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం

## శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు



**శివంపేట్ ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్ )** శివంపేట మండల ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఈ మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అన్నారు.

### ఆరూర్ లో పర్యటించిన

# గ్రూప్-1 అధికారులు

- ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన గ్రూప్-1 అధికారులు



**సదాశివపేట. ఫిబ్రవరి 18. (సిరిన్యూస్)** సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో గ్రూప్-1 అధికారులు మంగళవారం,బుధవారం మండల పరిధిలోని ఆరుర్ గ్రామాన్ని సందర్శించి గ్రామాల్లోని అభివృద్ధి పనులను పరిశీలించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆర్డీవో స్సాయి అధికారి వెంకటేష్ ప్రసాద్ మున్సిపల్ అధికారి ఫణి గోపాల్ , డీస్పీలు నరేష్ కుమార్ యశశ్విని, కవిత పర్యటించారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న పథకాలపై ఆరాతీశారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, తాగునీరు, మురుగు కాల్వలు, పారిశుధ్య నిర్వహణను అడిగితెలుసుకున్నారు. కూలీలతో ముఖా ముఖిగా చర్చించారు. డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతివనాలను, వైకుంఠ ధామాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయికోటి లావణ్య మధు, ఉపసర్పంచ్ విఠల్, పంచాయతీ కార్యదర్శి మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ మధు వార్డుసభ్యులు, ఏఎన్ఎం అంగన్వాడీ ఆశ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఆర్థిక భరోసా

- సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి



**శివంపేట్ ఫిబ్రవరి 18 ( సిరి న్యూస్** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ప్రముఖ సంఘసేవకులు, కొంతాన్పల్లి గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేయడం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, తలారి నర్సింలు - మౌనిక దంపతులకు పుట్టిన ఆడ బిడ్డ పుట్టిన సందర్భంగా రూ.5,000 మరియు బ్యాగరి సంతోష్ - నందు కిషోర్ దంపతులకు ఆడ బిడ్డ పుట్టిన సందర్భంగా రూ.5,000లను సర్పంచ్ స్వంత నిధుల నుండి అందజేశారు.ఆడపిల్లల భవిష్యత్తు భద్రత, విద్యాభివృద్ధి మరియు సమాన హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఈ సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు సీవీర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.





### అమీన్ పూర్ లో అంబరాన్నంటిన

# కేసీఆర్ జన్మదిన వేడుకలు

**అమీన్ పూర్, ఫిబ్రవరి 18, (సిరిన్యూస్)** బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు జన్మదిన వేడుకలు అమీన్ పూర్ డివిజన్ పరిధిలో అత్యంత ఘనంగ నిర్వహించారు. అమీన్పూర్ గ్రామంలోని కె.ఎస్.ఆర్.జి యువసేన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర నాయకురాలు శ్రీమతి కాటా సునీత రాజు గౌడ్ ప్రారంభించారు. ఘనంగా తెలంగాణ తెలుగుతల్లి విగ్రహావిష్కరణ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగ పార్టీ కార్యాలయం వద్ద ప్రతిష్ఠించిన తెలుగు తల్లి విగ్రహాన్ని సునీత గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఖ్యాతిని చాటిచెప్పేలా, తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగ ఈ విగ్రహాన్ని నేడు ఏర్పాటు చేయడం గర్వకారణంగా ఉందన్నారు.

**తీన్మార్ స్టెప్పులతో హోరెత్తిన అమీన్పూర్**

వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో సునీత రాజు గౌడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళా కార్యకర్తలతో కలిసి తీన్మార్ స్టెప్పులు వేస్తూ ఉత్సాహంగా కేసీఆర్ బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నారు. మహిళల ఆటపాటలతో అమీన్పూర్ గ్రామం పండుగ వాతావరణంతో నిండిపోయింది.

**ముఖ్య అతిథి గైర్హాజరుపై వివరణ**

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే, కొన్ని అనివార్య కారణాల వల్ల వారు హాజరుకాలేకపోయారని సునీత గౌడ్ తెలిపారు.

**ప్రజా సేవకే కె.ఎస్.ఆర్.జి కార్యాలయం**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమీన్పూర్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కొత్త కార్యాలయం పనిచేస్తుందని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు, స్థానిక నాయకులు మరియు అమీన్పూర్ మహిళలు పాల్గొని కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# అంతే క్రియలకు సర్పంచ్ ఆర్థిక సాయం



**టేక్మాల్ ఫిబ్రవరి18: సిరి న్యూస్:** అంతిమ సంస్కారం కోసం పదివేల ఆర్థిక సాయం చేసిన దాదాయపల్లి సర్పంచ్ దేశ్పాండే నర్సింగ్ రావు గ్రామానికి చెందిన తాళలిన ప్రభాకర్ గౌడ్ గారి తల్లి అంజమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని సర్పంచ్ నర్సింగరావు తన ఉదార స్వభావాన్ని చాటుకుంటూ ఆయన కుటుంబానికి దాన సంస్కారాల నిమిత్తం 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో కూడా ఆయన అంజమ్మ గతంలో అనారోగ్యం బారిన పడడంతో, విషయం తెలుసుకున్న నర్సింగ్ రావు ఆమె కుటుంబానికి 50వేల రూపాయలు ఆసుపత్రిలో ఖర్చు నిమిత్తము అందివ్వడం జరిగింది. గ్రామంలో ఎవరు చనిపోయిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటున్నానని, తాను అందుబాటులో లేకుంటే, నర్సింగ్ రావు దేశ్ పాండే యువసేన వారిచే అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

# బీరప్ప స్వామి దేవాలయంకు భూమి పూజ

**సదాశివపేట. ఫిబ్రవరి 18. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని మిలిగిరి పేట గ్రామంలో కురుమ సంఘం పెద్దల ఆధ్వర్యంలో బీరప్ప స్వామి దేవాలయం భూమి పూజ గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్య, వార్డ్ నెంబర్ నరసింహారెడ్డి, మైలారం సంజీవ రెడ్డి, సంగారెడ్డి మల్లారెడ్డి, మహమ్మద్ సంఘం పెద్దలు పీజీ విట్టల్, జి. మాణిక్యం, పీజీ మల్లన్న, సూరయ్య, సంగయ్య, పెద్దగొల్ల శీను, పీజీ నారాయణ, పీజీ కుమార్, పీజీ నాగన్న కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పులిమామిడి మమతను సన్మానించిన తెలంగాణ విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు



**సదాశివపేట. ఫిబ్రవరి18. (సిరిన్యూస్)** సదాశివపేట పట్టణంలోని పులిమామిడి రాజు నివాసంలో 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమతను తెలంగాణ విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ విద్దుత్ సంఘం సెక్రటరీ ఎ. బాలకృష్ణ, ఎం. దాత్తాత్రి, రిటైర్డ్ టిఎసిఎస్ సివో ఎం. విజయ్ కుమార్ యాదవ్, మనోహర్ పాల్గొన్నారు.

### అక్కన్నపేట ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా స్వయం పాలన

**రామాయంపేట, ఫిబ్రవరి 18 (సిరి న్యూస్)** రామాయంపేట మండలం అక్కన్నపేట ప్రాథమిక పాఠశాల బీసీ కాలనీ యందు స్వయం సపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలోDEO గా J.సాత్విక, MEO గా బి. రాహుల్ ప్రధానోపాధ్యాయులుగా ఆర్. హర్షవర్ధన్ ఉపాధ్యాయులుగా సమన్విత, ప్రణతి, లాస్య, విగ్నేష్ లు పాల్గొనడం జరిగింది. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ గారు మరియు ఉపాధ్యాయులు రమేష్ గారు స్వప్న గారు పిల్లలను అభినందించి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరడం జరిగింది.

